క్లుప్తంగా

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

లోకేశ్వరం: మండలంలోని పిప్రి గ్రామంలో పొడ్డె పెద్ద భోజన్నకు చెందిన గేదె శుక్రవారం కరెంటు షాక్‌తో మృతి చెందింది. రోజు మా దిరిగానే ఉదయం మేత కోసం అదే గ్రామా నికి చెందిన తాట్ల నాగేష్ వ్యవసాయ భూమి వద్దకు తోలుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. మేత మేస్తూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ రూ.75 వేలు ఉంటుందని.. విద్యుత్ అధికా రులు స్పందించి నష్ట పరిహారం అందిం చాలని బాధితుడు వేడుకున్నాడు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత

ఖానాపూర్: మండలంలోని ఎర్వచింతల్ గ్రామంలో 11 మందికి ఇందిరమ్మ ఇళ్లు మం జూరవగా వాటికి సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం పంచాయతీ కార్యాల యంలో లబ్ధిదారులకు అందించారు. పం చాయతీ కార్యదర్శి హనుమంత్, నాయకులు భిక్కునాయక్, నరేశ్, అంబాజీ, రవీందర్, కలిరాం, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ డీఏలు ఇవ్వాలి

నిర్మల్‌ఖిల్లా: ఇటీవల నిర్వహించిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సీపీఎస్ రద్దు ప్రస్తా వన లేకపోవడం విచారకరమని పాతపెన్షన్ ఉద్యమ రాష్ట్రనాయకులు సీపీఎస్ కృష్ణారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు అమలు చేసి.. పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదల చేయాలని కోరారు.

8న సర్వసభ్య సమావేశం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలోని టీఎన్జీవో సంఘ భవనంలో ఈనెల 8న మాల జంగం మహేశ్వర సంక్షేమ సంఘం సర్వసభ్య సమా వేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్య క్షుడు శాగంటి శాంతకుమార్, ప్రధాన కార్యద ర్శి పుసపూరి ప్రశాంత్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చిం చిన అంశాలు, త్వరలో జరగబోయే ఎన్నికల గురించి చర్చిస్తామని.. జిల్లాలోని కుల బాం ధవులు హాజరు కావాలని వారు కోరారు.

ఆస్పత్రికి వీల్ చైర్ల అందజేత

ఖానాపూర్: బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ పుట్టినరోజును పుర స్కరించుకుని ఆ పార్టీ నాయకుడు తోట సుమిత్ సమకూర్చిన రెండు వీల్‌చైర్లను శుక్ర వారం ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి అంద జేశారు. ఈసందర్భంగా ఆస్పత్రిలో రోగు లకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముం దు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో నిర్వహిస్తున్న వేసవి క్రీడాశిబిరంలో బీఆర్ ఎస్ నాయకుడు సంద రాకేశ్ విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. స్థానిక జగన్నాథ్ రావు చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ప్రదీప్, బీసీ రాజన్న, గౌరికార్ రాజు, శ్రావణ్, ఖలీల్, సుమన్, మహేందర్, దివాకర్, వెంకటేశ్వర్ రావు, ప్రకాశ్, ఇర్ఫాన్, మహిపాల్, ధర్మ రాజు, ప్రణీత్, ప్రసాద్, వాహబ్, లింగన్న, మనోజ్, రమేశ్, సోయబ్, శ్రీనివాస్, ఎర్రన్న, వంశీ, గంగన్న తదితరులు ఉన్నారు.

విగ్రహం ఏర్పాటుకు పూజ



భూమిపూజలో పాల్గొన్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లిలో రామాలయం ఆవరణలో రూ.రెండు లక్షల తో 12 ఫీట్ల హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అదే గ్రామానికి చెందిన అయిట్ల సుదర్శన్ దంపతులు ముందుకొచ్చారు. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా భూమిపూజ చేశారు. ఆలయ కమిటీ స భ్యు లు గంగారెడ్డి, గంగాధర్, రాజేందర్, ప్ర శాం త్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విత్తనశుద్ధి చేసుకోవాలి

సోన్: రైతులు విత్తే ముందు రిడోమిల్ ఎంజెడ్ లేదా ట్రైకోడెర్మావిరిడేతో పసుపు కొమ్ములను శుద్ధి చేసుకోవాలని ఏవో వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని లోకల్ వెల్మల్ గ్రామ శివారులో పసుపు సాగును ఏవో పరిశీలించి మాట్లాడారు. లైసెన్స్ కలిగిన డీలర్ల నుంచే విత్తనాలు కొని.. వాటి రసీదులను పంట పూర్తయ్యే వరకు భద్రప ర్చుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్ర మంలో రైతు భీమేశ్వర్ తదితరులు ఉన్నారు.

చెక్కులు అందజేత

భైంసాటౌన్: పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో శుక్రవారం ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు లు పంపిణీ చేశారు. 102 మందికి రూ.48ల క్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 నెలల కాలంలో అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 2,700 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మం జూరు చేయించినట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ నర్సారెడ్డి, బీజేపీ పట్టణ అధ్య క్షుడు రావుల రాము, మండల అధ్యక్షురాలు సుష్మరెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

పల్లెల్లో పారిశుద్ధ్య జోన్లు

- కనిష్టంగా రెండు, గరిష్టంగా నాలుగు చొప్పున ఏర్పాటు
- స్వచ్ఛత, పచ్చదనం పెంచేలా కొత్త కార్యాచరణ

నిర్మల్‌చైన్‌గేట్: ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛత, పచ్చదనం పెంపొందించేందుకు కొత్త కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తోంది. ఇంటిం టికీ చెత్త సేకరణ, ఘన–ద్రవ వ్యర్థాల నిర్వహణ, మురుగు కాలువలు, రహదారుల శుభ్రతను మెరు గుపర్చడానికి సమగ్ర విధానాలను రూపొందించిం ది. పంచాయతీల్లో పారిశుద్ధ్య సమస్యలు పెరిగిపో వడం, తగినంత మంది కార్మికులు లేక సమస్యలు పూర్తిగా పరిష్కారం కాకపోవడాన్ని గుర్తించిన ప్రభుత్వం, పారిశుద్ధ్య జోన్ల విధానం ప్రవేశపెట్టిం ది. ప్రతీ గ్రామాన్ని నివాస గృహాలు, విస్తీర్ణం, కార్మికుల సంఖ్య ఆధారంగా జోన్లుగా విభజిం చారు. చిన్న గ్రామపంచాయతీల్లో కనీసం 2 జోన్లు, పెద్ద పంచాయతీల్లో గరిష్ఠంగా 4 జోన్లు ఏర్పాటు చేశారు. ఈ కొత్త విధానంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

సేంద్రియ ఎరువులు, వ్యర్థాల రీసైక్లింగ్

స్వచ్ఛత కార్యక్రమాలతోపాటు, పంచాయతీల ఆదాయాన్ని పెంచేందుకు కూడా ప్రభుత్వం చర్య లు చేపట్టింది. ఇంటింటా సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి, తడి చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేయనున్నారు. గ్రామాల్లో ఖాళీగా ఉన్న కంపోస్టు షెడ్లలో తడి చెత్తను ఉపయో గించి సేంద్రియ ఎరువులను తయారు చేసి, నర్స రీల్లోని మొక్కలకు వినియోగించడం లేదా విక్ర యించడం ద్వారా ఆదాయం పొందనున్నారు. పొడి చెత్త నుంచి సేకరించిన ప్లాస్టిక్, గాజు, ఇతర వస్తువులను రీసైక్లింగ్ కేంద్రాలకు పంపించి అద నపు ఆదాయం సమకూర్చనున్నారు. ఈ ప్రక్రి యను ఎంపీవో, డీఎల్పీవో, డీపీవో స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు. సమాచారం మొత్తాన్ని 'పల్లె ప్రగతి' యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు.



చించోలి(బి) గ్రామపంచాయతీ కార్యాలయం

పనితీరు మెరుగు కోసమే

పంచాయతీల్లో పారిశుద్ధ్య పనితీరును మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కొత్త ప్రణాళికలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య జోన్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గృహాలు, విస్తీర్ణం బట్టి కార్యదర్శులు ప్రతీ పంచాయతీలో జోన్లను ఏర్పాటు చేశారు.

– శ్రీనివాస్, డీపీవో

రోజువారీ నివేదికలు..

జిల్లాలోని 400 గ్రామ పంచాయతీల్లో 1,062 పారిశుద్ధ్య జోన్లను ఏర్పాటు చేశారు. ప్రతీ పంచాయతీలో జోన్లను సూచిస్తూ పారిశుద్ధ్య మ్యాప్‌ను తయారు చేయాలి. ఈ మ్యాప్‌లో జోన్ల పరిధిలోని నివాస గృహాలు, మురుగు కాలువలు, సీసీ రోడ్ల పొడవు, ఖాళీ స్థలాల వివరా లను పొందుపరచాలి. షెడ్యూల్ ప్ర కారం ఒక జోన్‌లో కార్మికులతో పారిశు ద్ధ్య సమస్యలను పరిష్కరించి, మరుసటి రోజు మరో జోన్‌లో పనులు ప్రారంభిస్తారు. చక్రీయ పద్ధ తిలో జోన్లలో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. రోజువారీ పారిశు ద్ధ్య నివేదిక(డీఎస్ఆర్ను 'పల్లె ప్రగతి' యాప్‌లో నమోదు చేస్తారు.

మండలం	పంచాయతీలు	గృహాలు	జోన్లు
బాసర	10	5,063	35
భైంసా	30	11,100	97
దస్తురాబాద్	13	4,421	26
దిలావర్‌పూర్	12	6.643	33
కడెం	29	10,370	60
ఖానాపూర్	25	9,861	57
కుభీర్	42	11,669	112
కుంటాల	15	6,523	46
లక్ష్మణచాంద	18	8,175	60
లోకేశ్వరం	25	9,583	66
మామడ	27	8,767	56
ముధోల్	19	9,715	54
నర్సాపూర్(జి)	13	6,534	32
నిర్మల్ రూరల్	20	6,743	65
పెంబి	24	3,935	45
సారంగాపూర్	32	13,012	73
సోన్	14	6,958	48
తానూరు	32	10,827	97

మహనీయుల మాటలు ఆచరించాలి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

ఖానాపూర్: మహనీయుల చెప్పిన మాటలను, బో ధించిన ప్రవచనాలను ఆచరిస్తే వారిని గౌరవించి నట్లు అవుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండలంలోని గోసంపల్లి గ్రామంలో శుక్రవారం జగదాంబదేవి, సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు హాజరై మాట్లా డారు. కైలాస్ టేకిడికి చెందిన లింబా మహరాజ్ ప్రవచనాలు అనుసరణీయమన్నారు. అంతకుముం దు పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మె ల్యేను సన్మానించారు. భూమన్న, దయానంద్, నిమ్మల రమేశ్, చిన్నం సత్యం, భూక్యా భీంజీ, ధారావత్ రాజు, గుగ్లావత్ రాంచందర్, ధారావత్ రాజేందర్, గుగ్లావత్ కిషన్, పంతులు నాయక్, మోతీలాల్, నందునాయక్, తదితరులు ఉన్నారు.

ఆయిల్ పాం సాగుపై దృష్టి సారించాలి

కడెం: రైతులు ఆయిల్‌పాం సాగుపై దృష్టి సారిం చాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్ర వారం కడెంలో ఆయిల్‌పాం గెలల కొనుగోలును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలకేం ద్రంలోని రైతువేదికలో ఉద్యాన, పట్టుపరిశ్రమ ఆధ్వర్యంలో ఆయిల్ పాం సాగు విధానంపై అవ గాహన సదస్సు నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారుల, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. అనంతరం జీలుగ విత్తనాలు పంపి ణీ చేశారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

కౌలు రైతులను ఆదుకోవాలి

సోన్: కౌలురైతుల ఆత్మహత్యలు పెరిగాయని.. ప్రభుత్వం వెంటనే కౌలురైతులను ఆదుకోవాలని రైతు స్వరాజ్యం వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. మండలం లోని సాకెర, కద్తాల్ గ్రామాల్లో కౌలు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో కౌలు రైతుకు గుర్తింపు కార్డులు ఇచ్చిందని.. కాని ప్రస్తుత ప్రభుత్వం కౌలురైతుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నా రని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించే బోనస్, పరిహారం కౌలురైతులకు అందేలా చూడాలని కోరారు. రైతు స్వరాజ్య వేదిక బృంద సభ్యులు గీత, శశిమాల, సునీత రైతులు, ఎర్రన్న, పోశెట్టి, రామేశ్వరరావ్ సదానందం తదితరులున్నారు.



కద్తాల్‌లో మాట్లాడుతున్న బొర్రన్న

'బుద్ధ విగ్రహం పునఃప్రతిష్ఠించాలి'

భైంసాటౌన్: ముధోల్ మండలం రాళ్ల బోరిగాంలో బుద్ధవిగ్రహం పునఃప్రతిష్ఠించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం నూతన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని బస్టాండ్ ఎదుట అంబేడ్కర్ విగ్రహం వద్ద విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామంలోని ప్రభుత్వ భూమిలో బుద్ధవిహార్ కోసం స్థలం, నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు. గ్రామ దళితులు కలె క్టర్, ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా.. పట్టించుకోవడం లేదన్నారు. దీక్షకు మద్దతు తెలి పేందుకు ఈనెల 12న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రానున్నట్లు పేర్కొన్నారు. విగ్రహ పరిరక్షణ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గాలివానకు అతలాకుతలం



నర్సాపూర్‌పై రోడ్డుపై పడిన చెట్టు



రాచాపూర్‌లో కిందపడిన ట్రాన్స్‌ఫార్మర్, స్తంభం

లక్ష్మణచాంద: మండలంలో శుక్రవారం మధ్యా హ్నం ఈదురుగాలుల వర్షం బీభత్సం సృష్టించింది. నర్సాపూర్ వద్ద రోడ్డుపై చెట్టు పడిపోయింది. ఆ సమయంలో ఎవరూ రాకపోవంతో ప్రమాదం తప్పింది. బాబాపూర్‌లో ఓ ఇంటి పక్కన నిలిపిన ట్రాక్టర్‌పై చెట్టు విరిగిపడగా వాహనం దెబ్బతింది. పొట్టపెల్లి(కే) గ్రామంలో మధ్యాహ్నం 3 నుంచి రాత్రి ఏడు గంటల వరకు వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. రాచాపూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ కింద పడగా విద్యుత్ స్తంభం విరిగిపోయింది. పోశెట్టి అనే రైతు ఇంటి ఎ దుట షెడ్డుపై రేకులు ఎగిరి పక్కన పడిపోయాయి.

మీనాక్షి నటరాజన్‌ను కలిసిన జిల్లా నేతలు

నిర్మల్‌చైన్‌గేట్: ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజ్ మీనన్‌ను తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, ఇందిరా ఫెలోషిప్ జోనల్ బాధ్యురాలు అల్లూరి కృష్ణవేణి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధితోపాటు నిర్మల్ జిల్లా తాజా రాజకీయ పరిస్థి తులు, మహిళా సాధికారత, స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ఎలా విజయం సాధించాలనే అంశాలపై చర్చిం చినట్లు తెలిపారు. ఆమె వెంట నిర్మల్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎంబరి సౌమ్య, నిర్మల్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వాసవి, సోన్ మం డల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ తదితరులు పాల్గొన్నారు.



నటరాజన్‌తో జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు

ఎల్లాపూర్‌లో కొలతలు చేపట్టిన అధికారులు

ఖానాపూర్: మండలంలోని పాతఎల్లాపూర్ గ్రామం లో భూభారతి రెవెన్యూ సదస్సులో రైతు ఆందోళన వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ ఘటన లో ఇప్పటికే ఏఎస్ఐ రాంచందర్ సస్పెండ్ అయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి రైతు భూవివాదానికి సంబం ధించి గురువారం ఇరువర్గాలను పిలిపించి తహ సీల్దార్ కార్యాలయంలో విచారించారు. శుక్రవారం మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 5లో భూమి మోక మీదకు వెళ్లిన అధికారు లు ఇరుపక్షాలను పిలిపించి వారి ఆధీనంలో ఉన్న భూమికి ఆర్ఐ సత్యనారాయణ, సర్వేయర్ కిషన్ సమక్షంలో కొలతలు చేపట్టారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తహసీల్దార్ సుజాత తెలిపారు.



వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

సంక్షిప్త వార్తలు

మొక్కలు నాటాలి

భైంసాటౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పట్టణంలోని జీఆర్పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ప్రపం చ పర్యావరణ దినో త్సవం నిర్వహించారు. ఈసం దర్భంగా కళా శాల ఆవరణలో మొక్కలు నాటారు. అధ్యాపకులు పవన్ కుమార్ పాండే, పీజీ రెడ్డి, రవికుమార్, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్‌లో మున్నూ రుకాపు సంఘం గ్రామ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గ్రామ అధ్య క్షుడిగా గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బూసి నర్సయ్య, కోశాధికారిగా బక్కశెట్టి చిన్న శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా గాజుల లచ్చన్న, గౌరవ అధ్యక్షుడిగా జంగిలి సత్తయ్య, పలువురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

నర్సాపూర్ (జి): ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశు భ్రత పాటించాలని ఎంపీడీవో పుష్పలత సూచిం చారు. మండలంలోని రాంపూర్‌తోపాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిం చారు. టైర్లు, డ్రమ్ములు, కుండలు, కూలర్లలో నిల్వ నీటిని పారబోయించారు. వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యదర్శులు, అంగన్వాడీ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కుంటాల మండలంలో..

కుంటాల: ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిం చాలని ఎంపీడీవో లింబాద్రి పేర్కొన్నారు. శుక్ర వారం డ్రైడే సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఎంపీవో ఎంఏ రహీంఖాన్, పం చాయతీ కార్యదర్శులు, ఆశ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

లక్ష్మణచాంద: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పక డ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో రాధ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో సమా వేశ మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీల కార్యదర్శులతో ఎంపీడీవో రాధ, వైద్యురాలు ప్రత్యూష సమీక్ష నిర్వహించారు. అనం తరం మాచాపూర్‌లో డ్రైడే నిర్వహించారు. ఎంపీవో అమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే చేర్పించాలి

- నేనూ, ఎక్కువ మంది అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే
- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్
- ప్రారంభమైన జయశంకర్ బడిబాట



తానూరు: బోంద్రట్‌లో మాట్లాడుతున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

తానూరు: మండలంలోని బోంద్రట్ గ్రామంలో నిర్వహించిన బడిబాటలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని మాట్లాడారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈస్థాయికి వచ్చినట్లు పేర్కొ న్నారు. ఇక్కడున్న ఎంపీడీవో, ఎంఈవో, ఇతర సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలో చదివి కొలువులు సాధించినవారేనని గుర్తు చేశారు. అమ్మ పేరిట ఓ మొక్క కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవర ణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీ వో నసీరొద్దీన్, ఎంఈవో నరేందర్, నాయకులు శివాజీ పటేల్, ఉపాధ్యాయులు విద్యార్థుల పోషకు లు తదితరులు పాల్గొన్నారు. ఎల్వి గ్రామంలో ఏక్ పేడ్ మాకే నామ్ లో భాగంగా పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటి నీరు పోశారు.

భైంసారూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని సౌక ర్యాలు కల్పిస్తున్నామని.. తల్లిదండ్రులూ పిల్లలను సర్కారు బడులకే పంపించాలని ఎమ్మెల్యే రామా రావు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని మహాగాం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభించగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయు లతో విద్యాబోధన జరుగుతుందని అన్నారు. కార్య క్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ సుభాశ్, ఉపాధ్యాయులు దేవిదాస్, గంగుల చిన్నన్న, నంగి కృష్ణ తదితరులు ఉన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మల్లేశ్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల నుంచి కోరుకున్నది సాధిస్తే ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇరు గ్రామాల ప్రత్యేకాధికారి రాజమల్లు, ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, కృష్ణవేణి వరలక్ష్మి, కార్యదర్శులు భూపాల్ రెడ్డి, అశోక్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని గ్రామపం చాయతీ కార్యాలయం నుంచి వీధుల్లో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిం చాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జెడ్పీహెచ్ఎస్ ఇన్‌ఛార్జి హెచ్ఎం పురుషోత్తం, ఉపా ధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలో బడిబాట కార్యక్ర మాన్ని ఎంఈవో గంగాధర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ విశ్వంబర్, డీటీ యాద వరావ్, ఉపాధ్యాయులు కోట వేణు, రవీందర్, శ్రీనివాస్, కోటేశ్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

కుంటాల: మండలంలోని విఠాపూర్‌లో బడిబాట కార్యక్రమాన్ని ఎంఈవో ముత్యం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను పోషకు లకు వివరించారు. ప్రధానోపా ధ్యాయులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.



సోన్: న్యూవెల్మల్‌లో ప్రతులు ప్రదర్శిస్తూ..



బాసరలో అడ్మిషన్ ఇస్తున్న అధికారులు

బాసర: మండల కేంద్రంలో గ్రామసభ అనంతరం బడిబాట కార్యక్రమం నిర్వహించగా పలువురు అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ పవన్‌చంద్ర, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీఓ గంగాసింగ్, ఎం ఈవో మైసాజీ, హెచ్ఎంలు నర్సయ్య, గంగారావు పాల్గొన్నారు. బాసర ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు విద్యార్థులను చేర్పించిన హెచ్ఎం బక్కల్ గం గారావును అధికారులు అభినందించారు.

ఖానాపూర్: బడిబాటలో భాగంగా మండలంలోని పాతఎల్లాపూర్‌లో ఎంఈవో ప్రేమ్‌సాగర్, ఎంపీడీ వో సునీత, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రమాదేవి ఆధ్వ ర్యంలో పాఠశాల ప్రచార కరపత్రాలను ఆవిష్కరిం చారు. గోడలపంపులో ఉపాధ్యాయులు విద్యాసాగ ర్, రజిత ఆధ్వర్యంలో.. మస్కాపూర్‌లో హెచ్ఎం నరేందర్ రావు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

వంట సిబ్బందికి శిక్షణ

సోన్: మండల కేంద్రంలోని కేజీబీవీలో కేజీబీవీ టీఎస్ఎంఎస్, యూఆర్ఎస్, గురుకుల పాఠశా లలో పనిచేస్తున్న వంట సిబ్బందికి శుక్రవారం నూతన మెనూపై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. డీఈవో రామారావు మాట్లాడుతూ విద్యార్థు లకు రుచికరమైన, పౌష్టిక ఆహారం అందిం చాలని అన్నారు. సరైన జాగ్రత్తలు పాటిస్తూ, నాణ్యమైన సరుకులతో రుచికరంగా వండి, వడ్డించాలని తెలియజేశారు. కేజీబీవీల సమన్వ యకర్త సలోమీకరుణ, విద్యాశాఖ సమన్వయక ర్తలు నరసయ్య, ప్రవీణ్‌కుమార్, లింబాద్రి, సోన్ కేజీబీవీ ప్రత్యేక అధికారి లతాదేవి, డీఆర్పీ సమత తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు

ఖానాపూర్: మండలంలోని దిలావర్‌పూర్‌లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 30 దరఖాస్తులు, మేడంపల్లిలో 19 దరఖాస్తులు వచ్చి నట్లు తహసీల్దార్ సుజాత పేర్కొన్నారు. సీనియర్ అసిస్టెంట్ సబిత, ఆర్ఐలు సత్యనారాయణ, నాగే ష్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్, బోరిగాం గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ సరిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నర్సాపూర్(జి): మండలంలోని నర్సాపూర్(జి)లో 12, బామ్ని(బి)లో 3 దరఖాస్తులు వచ్చినట్లు తహ సీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ హేమలత, రికార్డ్ అసిస్టెంట్ కల్యాణి పాల్గొన్నారు.

మామడ: మండలంలోని గాయిద్‌పల్లిలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. డిప్యూటీ తహసి ల్దార్ సంతోష్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని కిష్టాపూర్, నగర్ గ్రామా ల్లో 62 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ సర్ఫరాజ్ అహ్మద్ పేర్కొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలి'

నిర్మల్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే నని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి స్పష్టం చేశారు. శుక్ర వారం జిల్లాకేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడి బాట కళాజాతలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడీడు పిల్లల సంఖ్య ఆధా రంగా గ్రామీణ ప్రాంతంలో బడులను ×రీఆర్గనైజ్‌× చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేసి.. తరగతికో గది, ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు ఉండేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యకు పది శాతం, రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ తరగతుల ఏర్పాటుకు రూ.5 వేల కోట్లను ప్రత్యేక గ్రాంటుగా ఇవ్వాలని కోరారు. ఎయి డెడ్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇందులో ఆ సం ఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి శంకర్, పెంట అశోక్, ఏసీజీఈ ముడారపు పరమేశ్వర్, కురుమే నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

'జాతిపితగా ప్రకటించాలి'

నిర్మల్‌టౌన్: ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను తెలం గాణ జాతి పితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో అద నపు కలెక్టర్ కిశోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా కన్వీనర్ కాత్రజ్ అశోక్, కట్ట నరసిం హచారి, మంచిర్యాల పరమేశ్వర్, నరసింహులు, ఉమాపతి, గంగాధర్ పాల్గొన్నారు.